**AWARENESS PROGRAMME ON TASK (TELANGANA ACADEMY FOR SKILL & KNOWLEDGE)**

**ON 09-05-2022**

Telangana Academy for Skill & Knowledge (TASK) is an initiative of the state government of Telangana. TASK was established in 2014 for skilling youth and Creating Synergy between institutions of Government, Industry and Academia with the objective of improving quality, relevance, access and Outreach of training. It also facilitates entrepreneurial abilities and enhances industry linkages

Respected Principal, Dr. B. Santosh Kumar along with the TASK Coordinator, Dr. M. Naveen addressed the students at Government Degree College, Parkal on the occasion of Awareness Programme on TASK.






## ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో 'టాస్క్' అవగాహన సమావేశం




సమావేశంలో మాట్లాడుతున్న ప్రిన్సిపాల్ డాక్టర్ సంతోష్ కుమార్

**పరకాల, మే 9(ప్రభన్యూస్) :** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన 'టాస్క్ 'తెలంగాణ అకాడమీ ఫర్ స్కిల్ అండ్ నాలెడ్జ్ ' అవగాహన సమావేశం ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో నిర్వహించారు. సోమవారం రోజున ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో టాస్క్ అవగాహన సమావేశం ప్రిన్సిపాల్ డాక్టర్ బి సంతోష్ కుమార్ అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ సంతోష్ కుమార్ మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాలలో విద్యాను అభ్యసించే డిగ్రీ స్థాయి విద్యార్థులు 'టాస్కల్లో' తప్పని సరిగా తమ పేర్లు నమోదు చేసుకోవాలని, తద్వారా ఉపాధి అవకాశాలు మెరుగు పర్చు కోవాలని అన్నారు. టాస్క్- కళాశాల కో-ఆర్డినేటర్ డాక్టర్ మల్లం నవీన్ మాట్లాడుతూ టాస్క్ రిజిస్ట్రేషన్ ప్రతి డిగ్రీ విద్యార్థి విధిగా నమోదు చేయించుకోవాలని, ఎస్సీ, ఎస్టీ విద్యార్థులకు రూ. 290, బిసీ, ఓసీ విద్యార్థులకు రూ. 590 రిజిస్ట్రేషన్ రుసుముగా చెల్లించాల్సి ఉంటుందని తెలిపారు. టాస్క్- వరంగల్ కో-ఆర్డినేటర్ ఎం రామకృష్ణ మాట్లాడుతూ టాస్కల్లో నమోదు అయ్యిన విద్యార్థులకు కళాశాలలో ప్రత్యేక టాస్క్ తరగతులు నిర్వహిస్తామని, ఇంటర్వ్యూ, స్కిల్స్, కమ్యూనికేషన్ స్కిల్స్, రిజనింగ్ ఇతర వృత్తి గల నైపుణ్యాలను టాస్కల్లో భాగంగా నేర్పిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు డాక్టర్ వి రాజయ్య, అశోక్, రవికుమార్, ఈశ్వర్, సంజయ్ ఇతర అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## 'టాస్క్'తో ఉపాధి అవకాశాలు

పరకాల, మే 9 : గ్రామీణ ప్రాంత విద్యార్థులకు తెలంగాణ అకాడమీ ఫర్ స్కిల్ అండ్ నాలెడ్జ్(టాస్క్)తో ఉపాధి అవకాశాలు పెరుగుతాయని ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ బీ సంతోష్‌కుమార్ అన్నారు. సోమవారం కళాశాల ఆవరణలో విద్యార్థులకు టాస్క్‌పై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ మాట్లాడుతూ ప్రతి విద్యార్థి టాస్క్ ప్రోగ్రాంలో పేర్లను నమోదు చేసుకోవాలన్నారు. టాస్క్ ప్రోగ్రాంలో భాగంగా విద్యార్థులకు కమ్యూనికేషన్ అండ్ రీజనింగ్ స్కిల్స్‌తో పాటు ఇంటర్వ్యూ స్కిల్స్, వృత్తిపరమైన నైపుణ్యాలపై శిక్షణ ఇస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో టాస్క్ వరంగల్ కోఆర్డినేటర్ రామకృష్ణన్, కాలేజీ కోఆర్డినేటర్ నవీన్, అధ్యాపకులు రాజయ్య, మోరె అశోక్, రవికుమార్, అనిల్, ఈశ్వర్, సంజయ్ పాల్గొన్నారు.